# నల్లగొండ గడ్డ.. గులాబీ అడ్డా

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- గులాబీ వనాన్ని తలపించిన నల్లగొండ ర్యాలీ
- పది వేల బైకులతో భారీ ప్రదర్శన



నల్లగొండ ర్యాలీలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పక్కన ఎమ్మెల్సీ తక్కెళ్ల రవీందర్‌రావు

నల్లగొండ, నవంబర్ 28 : నల్లగొండ గడ్డ.. గులాబీ అడ్డా అని ఎన్ని కుట్రలు పన్నిన నల్లగొండ గడ్డపై ఎగిరేది బీఆర్‌ఎస్ జెండానని బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో నల్లగొండ పట్టణంలో బీఆర్‌ఎస్ భారీ ర్యాలీ నిర్వహించింది. దాదాపుగా 10వేలకు పైగా బైకులతో పుర వీధుల్లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. మరోసారి కంచర్ల గెలిస్తేనే అభివృద్ధి కొనసాగుతుందని లేదంటే జరిగే అభివృద్ధి ఆగిపోతుందని నినదించారు. హైదరాబాద్ రోడ్డులోని మర్రిగూడ బైపాస్ సమీపంలోని లక్ష్మి గార్డెన్స్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ క్లాక్ టవర్ వరకు సాగింది. ఈ ర్యాలీకి పెద్ద సంఖ్యలో నియోజక వర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్‌లో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండలో ఓడిపోయి హైదరాబాద్‌కు వెళ్లిన వ్యక్తి ఈ ఎన్నికలల్లో డబ్బు సంచులతో వచ్చి నాయకులను కొనుగోలు చేసి హడావిడి చేస్తున్నాడని, ఆయనకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసమే ఉన్నానని, తన బలం, బలగం ప్రజలేనని అన్నారు. నాలుగున్నరేండ్లలో నియోజకవర్గానికి ఎంత చేయాలో అంత చేశానని, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. పోలింగ్‌కు మరికొన్ని గంటలు మాత్రమే సమయం ఉందని, కార్యకర్తలు అందరూ ప్రతి ఓటరు వద్దకు వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసేలా కృషి చేయాలని కోరారు. 2014లో కుట్రలు కుతంత్రాలతో ఆటో గుర్తును తీసుకువచ్చి తనను ఓడించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. ఈసారి కూడా గుర్తును పోలిన రెండు గుర్తులను తీసుకువచ్చి కుట్రలు కుతంత్రాలకు తెర లేపాడని విమర్శించారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ నల్లగొండలో నిర్వహించిన ఈ ర్యాలీని చూస్తే భూపాల్ రెడ్డి గెలుపు ఖాయమైందని ఇక మెజార్టీయే మన ముందు ఉన్న లక్ష్యమని అన్నారు. గత ఎన్నికల్లో సీఎం ఇచ్చిన మాట ప్రకారం నల్లగొండలోరూ. 1,400 కోట్లతో అభివృద్ధి పులు చేపట్టామని మరోసారి భూపాల్‌రెడ్డికి అవకాశమిస్తే ఈ నల్లగొండ రూపు రేఖలే మారుతాయని అన్నారు. ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజియొద్దీన్ మాట్లాడుతూ నల్లగొండలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డికి ఓటేసే గెలిపిస్తేనే ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కొనసాగుతుందని లేదంటే ఆగిపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, ఆలకుంట్ల మోహన్ బాబు, మారగోని గణేశ్, సుంకరి మల్లేశ్ గౌడ్, కనగల్ ఎంపీపీ కరీంపాషా, రావుల శ్రీనివాస రెడ్డి, యాట జయప్రదారెడ్డి, దేప వెంకట్ రెడ్డి, ఐతగోని యాదయ్య, పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, కొండ్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ పాల్గొన్నారు.



నల్లగొండ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

## ప్రచారం పరిసమాప్తం

(మొదటి పేజీ తరువాయి)

ధ్వనులతో హోరెత్తిన వీధుల్లో నిశ్శబ్ధం ఆవరించింది. ఎక్కడివారే అక్కడే అంతా గప్‌చుప్ అన్నట్లుగా మారింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగిసింది. దాంతో చివరి రోజు ఉమ్మడి జిల్లా అంతటా ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీ ర్యాలీలతో బలప్రదర్శనకు సిద్ధపడ్డారు. ఇక ప్రచారం ముగియడంతో అభ్యర్థులంతా పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రధానంగా దృష్టి సారించారు. ఇన్నాళ్లు చేసిన ప్రచార ఫలితం రాబట్టే దిశగా ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం రేపటి పోలింగ్‌పై దృష్టి సారించింది. కట్టుదిట్టమైన చర్యలు చేపడుతూ పకడ్బందీ ఏర్పాట్లతో స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. బుధవారం ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రాల నుంచి పోలింగ్ సామగ్రిని తీసుకుని సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. గురువారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగనున్న పోలింగ్‌కు సర్వ సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ప్రకటించారు.

### చివరి రోజూ హోరెత్తిన ప్రచారం

ఎన్నికల ప్రచారం చివరి రోజు ఆయా పార్టీల అభ్యర్థులు రోడ్‌షోలు, ర్యాలీలతో బలప్రదర్శనలు చేశారు. ముఖ్యంగా బీఆర్‌ఎస్ అభ్యర్థులంతా వేలాది మంది యువత, పార్టీ శ్రేణులతో కలిసి కదం తొక్కారు. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు నిర్వహించిన ర్యాలీలు ప్రజలను ఆలోచనల్లో పడేశాయి. నల్లగొండ గడ్డ మరోసారి గులాబీ అడ్డగా మారబోతుందన్న సంకేతాలు వెలువడ్డాయి. అభ్యర్థులను ప్రకటించిన నాటి నుంచి ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీ అభ్యర్థులకు జనం జై కొడుతూనే ఉన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎదురొచ్చి స్వాగతించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో 12 సభలకు హాజరయ్యారు. ఈ సభలకు సగటున 60 వేల మందికి పైగా జనం తరలి వచ్చారు. ఇక మరోవైపు ప్రచారం ముగియడంతో మంగళవారం సాయంత్రం నుంచి 144 సెక్షన్‌ను అమలులోకి వచ్చింది. పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సంస్థలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. ఇక పోలింగ్ రోజున అన్ని రకాల ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు సెలవుదినంగా ఇప్పటికే ప్రకటించారు.

### నేడు పోలింగ్ సామగ్రి పంపిణీ

గురువారం ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభకానుంది. అంటే నేడే పోలింగ్ సామగ్రితో సహా సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్స్‌లో ఈవీఎంలను భద్రపరిచారు. ఇక్కడే డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేయనున్నారు. వీరంతా బుధవారం ఉదయం ఏడు గంటల వరకే తమకు కేటాయించిన నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూటరీ కేంద్రాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలిచ్చారు. వీరికి ర్యాండమైజ్ పద్ధతిలో పోలింగ్ కేంద్రాలకు కేటాయించనున్నారు. ఆయా రూట్ల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులతో సాయంత్రం వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. అనంతరం ఏడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్, ఎస్పీ అపూర్వరావు వెల్లడించారు.

## నిఘా నీడలో ఎన్నికలు

- జిల్లాలో 3,079 మందితో పోలీస్ బందోబస్తు
- 52 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తింపు

నీలగిరి, నవంబర్ 28 : రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జిల్లాలో శాంతి యుత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘాను పటిష్టం చేసింది. ఎన్నికల సంఘం సూచనల మేరకు అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తును కట్టుదిట్టం చేసింది. జిల్లాలోని 3,079 మంది పోలీస్ సిబ్బంది, 19 కేంద్ర బలగాలతోపాటు మూడు రాష్ట్ర బలగాలు ఇప్పటికే రంగంలోకి దిగాయి. 3,079 మంది పోలీసు సిబ్బంది, 19 కంపెనీల కేంద్ర బలగాలు, 3 ప్లాటున్ల టీఎస్‌ఎస్పీ సిబ్బంది, పెట్రోలింగ్ పార్టీలు, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్‌టీ), స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్‌ను ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 52 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన పోలీస్ యంత్రాంగం అక్కడ కేంద్ర పారా మిలటరీ బలగాల ద్వారా పటిష్ట భద్రత, ప్రతి పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు

### ప్రత్యేక బృందాలు

జిల్లాలో ప్రతి పోలింగ్ స్టేషన్ నుంచి స్ట్రాంగ్ రూమ్‌కు ఎన్నికల సామగ్రి ఈవీఎం, వీవీప్యాడ్‌లను తీసుకెళ్లడానికి ప్రత్యేక భద్రత కల్పించనున్నారు. ఇందు కోసం ఇప్పటికే ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఒక కిక్ రియాక్షన్ టీమ్ ఏర్పాటు చేశారు. ఈ టీమ్‌లో ఒక ఏఎస్ఐ, ఇద్దరు పోలీసులు, హెడ్‌కానిస్టేబుల్, ముగ్గురు హోంగార్డులు విధులు నిర్వహించనున్నారు. అలాగే రెండ్రోజుల్లో డబ్బు, మద్యం అధిక మొత్తంలో పంపిణీ అయ్యే అవకాశం ఉండడంతో దీనిపై పోలీసులు దృష్టి సారించారు. మొబైల్ పెట్రోలింగ్, బ్లూ కోర్టు టీమ్‌లు ఎప్పటికప్పుడు నిఘాను పెంచారు. అలాగే రౌడీ షీటర్లను బైండోవర్ చేసి లక్ష రూపాయల సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

### అమలుల్లోకి 144 సెక్షన్

- నవంబర్ 28న (మంగళవారం) సాయంత్రం 5 నుంచి డిసెంబర్ 4 ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో 5గురు కంటే ఎక్కువ మంది వ్యక్తులతో ఉండకూడదు.
- వేరే ప్రాంతం నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఎవ్వరూ ఉండకూడదు. లాడ్జిలు, గెస్ట్‌హౌస్‌లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మంగళవారం సాయం త్రం 5 గంటల లోపు ఖాళీ చేసి వెళ్లి పోవాలి
- పోలింగ్ జరిగే రోజు పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అంతరాయం కలిగించే ఏదైనా మండే పదార్థం ఉదాహరణకు టపాకాయలు లేదా ఇతర పదార్థాలను తీసుకెళ్లొద్దు
- . నవంబర్ 28 సాయంత్రం 5 నుంచి 30 ఎన్నికలు పూర్తయ్యే వరకు, డిసెంబర్ 3 కౌంటింగ్ రోజు కూడా వైన్స్ , కల్లు దుకాణాలు మూసి వేయాలి.

## ఎమ్మెల్యే కంచర్లకు మద్దతుగా ప్రచారం



నల్లగొండ రూరల్ : కొత్తపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

నల్లగొండ రూరల్, నవంబర్ 28: బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మంగళవారం బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి , పార్టీ మ్యానిఫెస్టోను ఇంటింటికి వివరించారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేశ్, సర్పంచ్‌చులు రొమ్ముల నాగయ్య పాల్గొన్నారు

### అభివృద్ధి చేసే వారిని ఆదరించాలి



తిప్పర్తి: సిలార్‌మియాగూడెంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ కవిత

తిప్పర్తి : అభివృద్ధి చేసే వారిని ప్రజలు ఆదరించాలని సిలార్‌మియాగూడెం సర్పంచ్ యర్రమాద కవితానరేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ నల్లగొండ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఆమె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'యువత ఓటు హక్కు వినియోగించుకోవాలి'

రామగిరి, నవంబర్ 28: యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. నల్లగొండలోని చర్లపల్లి డీవీఎం విద్యా సంస్థల్లో మంగళవారం సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందన్నారు. కార్యక్రమంలో డీవీఎం విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు బి.నారాయణరెడ్డి, జె.పుష్పాంజలి, ఎన్.శ్రీదేవి, బొడ్డుపల్లి రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.